# మెమొరీస్ ఆర్ మేడ్ ఆఫ్ దిస్

టి. డి. పి. ఆర్. వర్మ

సరాసరి జీవకోటిలో తనదే అగ్రతాంబూలమని విర్రవీగుతాడు మనిషి. బుద్బుదప్రాయమైన బ్రతుకు నిజానికి చివరికి మిగిలేదేమిటేమి, దుస్సహ వేదనా పూరితమైన స్మృతులు తప్ప. మరి ఈ అహంభావం దేనికో!

---

**అతను** గదిలో మంచంమీద పడుకుని కిటికీలో కాళ్ళుపెట్టి సామర్‌సెట్ మామ్ చిన్న కథలు చదువుతున్నాడు.

పుస్తకం పూర్తిచేసి గడియారంవైపు చూశాడు. ఆరున్నర అయింది. ప్రసాద్ కొత్తగా రెజిమెంట్‌కు వచ్చి వారం రోజులయింది. ఉన్న స్నేహితులందరూ తమ పనులలో ఊపిరి తిరగకుండా ఉన్నారు. ఏమి చెయ్యడానికి తోచక ఆలోచిస్తున్నాడు. 'కాజువల్ ఎఫైర్' కథలో జాక్ అల్మండ్ అంటే తన కెందుకో అభిమానం. ఆమెను ప్రేమించడంలో ప్రేమపై అతనికి ఉన్న గౌరవం, విశ్వాసం—అవును తనలోమాత్రం లేవా? తన అదృష్టమో ఏమో స్వల్ప వ్యవధిలోనే ఆమె పరిచయము. తరవాత ఆమె, ప్రేమ పొందగలిగాడు. రమ! ఈనాడు తను నిండు హృదయంతో ఆరాధిస్తున్న దేవత! ఆమెను తనదాన్నిగ చేసుకునే ప్రయత్నంలో తను ఎంతవరకు కృతకృత్యుడయ్యాడో, కాగలడో తనకే తెలియదు. ఎవరో తలుపు తట్టుతున్న శబ్దం విని "రండి" అన్నాడు. ఆర్డర్లీ ఒక కవరు చేతికి అందించి శాల్యూట్‌చేసి వెళ్ళిపోయాడు. అది ఆమె వ్రాసిన లేఖే. కవరు మీద వ్రాత చెబుతూనే ఉంది. సరిగా పదిహేను రోజులయింది తను ఉత్తరం వ్రాసి. "నేను కోపగించుకుంటానేమోనని దీనిలో ఏవేవో వ్రాస్తుంది.... పిచ్చి పిల్ల!" అంటూ ఉత్తరాన్ని ముద్దు పెట్టుకున్నాడు.

'ఫ్లైట్ లెఫ్టినెంట్ పి. ప్రసాద్'. 'ఆమె వ్రాతలో తన పేరు ఎంత అందంగా ఉంది!' అనుకుంటూ కవర్ జాగ్రత్తగా విప్పి చదవడం మొదలుపెట్టాడు.

"ప్రియమైన ప్రసాద్,

అన్ని రోజులూ ఉత్తరం వ్రాయకపోయినందుకు క్షమించు. అసలు ఇదైనా వ్రాయకూడదనుకున్నాను..."

'ఏమిటి?' అనుకుంటూ లేచి మంచంమీద కూర్చున్నాడు పడుకున్నవాడల్లా. "...ఎలా వ్రాయాలో తెలియడంలేదు. కాని, వ్రాయక తప్పదు. ఇక రమ నీది కాదు." ప్రసాద్ కళ్ళు బైర్లు కమ్మాయి. గది అంతా నరకంలా వేడిగా అనిపించింది ఒక్కసారిగా. సిగరెట్ వెలిగించి తిరిగి మొదలు పెట్టాడు. "నా వివాహం వచ్చే వారంలో జరగబోతూంది. నాకు తెలియకుండానే, నా అంగీకారం లేకుండానే నా జీవితాన్ని మరొక వ్యక్తికి అంకితం చెయ్యడానికి ప్రతిపాదించారు నా తల్లిదండ్రులు. అయినా ధైర్యం చేసి, నా హృదయంలో దాచి ఉంచిన మన ప్రేమను గురించి, నా కోర్కెను గురించి వెల్లడి చేశాను వారికి. ఫలితం— 'కులం కాని వాడితో వంశమర్యాదలకు అప్రతిష్ఠ తెచ్చే విధంగా ప్రవర్తించినందుకు సిగ్గుపడక, ప్రేమ అంటూ ఈ శుభ సమయంలో అపస్వరాలు పలుకుతున్నావా? ఈ విషయం బైటికి వస్తే నీ జీవితం అంతే!' అంటూ మండిపడ్డారు, నా వ్యక్తిగత సౌఖ్యాలతో సంబంధంలేని నన్ను పెంచి పెద్దదానిని చేసిన పెద్దలు! ప్రసాద్! భారత స్త్రీ జీవితమే ఇంత. పెద్దలు నిర్ణయించిన పరిధులు అధిగమించి ఆమె జీవించలేదు. కుల వ్యవస్థకు ప్రాధాన్యం ఇస్తుంది. అవసరం అయితే ప్రాణం ఇస్తుంది, భారతీయ సభ్యత! కాని, అదే కుల వ్యవస్థ మూలంగా ఎన్ని ప్రాణాలు బలిఅయిపోయినా దానికి లెక్కలేదు. దురదృష్టవశాత్తు స్త్రీగా జన్మించిన నేను, నా పెద్దల అభిప్రాయానికి ఎదురు చెప్పలేక పోయాను. ఎదురాడితే రాబోయే పర్యవసానాలు నాకు తెలుసు. వాటిని తట్టుకోగలిగే మనోధైర్యం కూడా నాకు లేదు. నేను అసహాయురాలిని, ప్రసాద్! 'రమా, నేనేం కావాలి?' అని అడుగుతున్నావా, ప్రసాద్? నేనేం చెయ్యగలను! నా సర్వస్వం నీకే అర్పించాను. నా హృదయం ఎప్పుడూ నీ దగ్గిరే ఉంటుంది. నా కన్న ఎక్కువగా చదువుకున్న స్త్రీని, అందమైన స్త్రీని వివాహం చేసుకుని నువ్వయినా ఆనందంగా జీవించు, ప్రసాద్. మిత్రురాలుగా, నా ఆఖరి కోర్కెగా నేను కోరుకునేది అదే!

నే నెక్కడ ఉన్నా నీ శ్రేయోభిలాషిణులలో ఒక దానిని అన్న సంగతి మరిచిపోకు. ఇంతకన్న ఈ అభాగిని ఇంకేం వ్రాయలేదు. నా వివాహానికి ఆహ్వానం పంపే స్వాతంత్ర్యం కూడా నాకు లేదు. క్షమిస్తావు కదూ?

నీ
రమ."

కళ్ళలో నీళ్ళు తుడుచుకుంటూ షెల్ఫ్ దగ్గిరికి వెళ్ళి విస్కీ బాటిల్ తీసి అందులో ఉన్నదంతా ఖాళీ చేసి సోఫాలో కూలబడిపోయాడు. ఎదురుగుండా రేడియో మీద రమ ఫోటో మసక మసకగా కనిపిస్తూంది. లేచి షెల్ఫ్ దగ్గిరికి వెళ్ళాడు. ఖాళీ సీసా వైపు చూసి గొణుక్కుంటూ, బయటికి వెళ్ళి జీప్ స్టార్ట్‌చేసి క్లబ్ వైపు బయలుదేరాడు. క్లబ్‌లో ఓమూల ప్లాట్‌ఫారం మీద ఆర్కెస్ట్రా 'లవ్ ఈజ్ ఎ మెనీ స్ప్లెన్‌డర్డ్ థింగ్' వాయిస్తున్నారు. బార్ దగ్గిరికి తూలుకుంటూ వెళ్ళాడు. 'బార్' మనిషి అలవాటు ప్రకారం బ్రాందీ పోస్తున్నాడు.

"నో నో, గివ్ మీ రమ్, ఐ వాంట్ టుబి స్ట్రైట్" అంటూ కౌంటర్ మీదికి వంగి షెల్ఫ్‌లో సీసా అందుకొని తాగినంతా తాగి పక్కన పెట్టాడు. "ఆపండి!" అంటూ అతను అరిచిన అరుపు విని హాల్లో అందరూ అతనివైపే ఆశ్చర్యంగా చూస్తున్నారు. బల్లలు తన్నుకుంటూ ఆర్కెస్ట్రా దగ్గిరికి వెళ్ళి "స్టాప్ దట్" అని మరోసారి అంటూ హాల్లో నించి బయటికి వెళ్ళిపోయాడు.

హిమాలయాల మీద నించి వీస్తున్న ఎముకలు కొరికే చలిగాలి అతనికేమీ అనిపించటం లేదు. చంద్రుణ్ణి దూరంలో మబ్బు దాచేసింది. మత్తుగా తూలుకుంటూ నడుస్తున్నాడు. నాలుగు నెలల క్రితం తాను ఊరినుంచి వచ్చే ముందు రోజున—

"ప్రసాద్, నువ్వు రేపే వెళ్ళిపోవాలా?" అంది కళ్ళలోకి చూస్తూ.

"అవును, రమా! తప్పదు. అయినా త్వరలోనే వచ్చేస్తాగా సెలవుపెట్టి? అపుడు మీ నాన్నగారిని పెళ్ళి విషయమై అడుగుదాము. ఈలోపల మా ఇంట్లో వాళ్ళనీ ఒప్పిస్తాను. అందాకా నాకోసం వేచి ఉంటావు కదూ?"

"నువ్వే నన్ను మరిచిపోవాలి గాని, నిన్నెప్పుడూ మరిచిపోలేను. ఎప్పుడూ నీ రమనే" అంటూ ఆమె అతని గుండెల్లో ముఖం దాచుకొని "ఉత్తరాలు వ్రాయడం మరిచిపోకేం? నువ్వు ఎదురుగ లేకపోతే నేను పిచ్చిదాన్నయిపోతాను. కనీసం ఉత్తరాలు అయినా..." అంటూంటే "ఛీ పిచ్చి పిల్లా!" అంటూ ఆమెను మరింత దగ్గిరికి లాక్కున్నాడు. పౌర్ణమి రాత్రి. ఆమె జడలోని సన్నజాజులూ, ఎన్నాళ్ళకోగాని ఇక కలుసుకోలేమన్న బాధ, ప్రేమ పెల్లుబికించాయి. రమ హృదయంలో దాగిన కోర్కెలు రేకెత్తించింది. ఆనాటి రాత్రి ఆమె పూర్తిగా అతని రమ అయిపోయింది. ఇవన్ని ఆలోచించుకుంటూ నడుస్తున్న ప్రసాద్ చేతిలో సిగరెట్ అయిపోవడంతో ఈ లోకంలోకి వచ్చాడు. బారక్స్ గేటుదాటి 'నాకు తెలియకుండానే ఫర్లాంగు దూరం వచ్చేశానా?' అనుకుంటూ గది చేరుకున్నాడు.

ఏప్రిల్ 30 వ తారీఖు. రాత్రి పన్నెండు గంటలయింది. ఈపాటికి పెళ్ళి తతంగం మొదలయి ఉంటుంది ఇంకో రెండు గంటల్లో, నా రమ —కాదు— దూరమైపోతుంది. ఆలోచిస్తూ గదిలో పచార్లు చేసి రైటింగ్ టేబిల్ దగ్గిరికి వెళ్ళి కూర్చుని వ్రాయడం మొదలుపెట్టాడు.



# మెమొరీస్ ఆర్ మేడ్ ఆఫ్ దీజ్

56—ఎ. పి. ఓ.

"ప్రియమైన రమకు, ఏప్రిల్ 30, 64.

నీ ఉత్తరం చదివాను. వారం రోజులదాకా సమాధానం వ్రాయకపోయినందుకు క్షమించు. అసలు నీకు ఇక ఉత్తరాలు వ్రాసే అధికారం ఏముంది గనక!

రమా, నన్ను విడిచి వెళ్ళిపోతున్నావు. నన్ను గురించి ఏమాత్రమైనా ఆలోచించావా? నీకోసం నా తల్లి దండ్రుల మనస్సుల్ని నొప్పించి అయినా వారు మన వివాహానికి అంగీకరించేటట్లు చేశాను. రేపో మాపో నాకు ప్రమోషన్ కూడా వస్తుంది. ప్రాణాలను కూడా లెక్క చెయ్యకుండా నీకోసం బెస్ట్ బాంబర్ పైలట్ అనే పేరు తెచ్చుకున్నాను. కాని, ఇప్పు డవన్నీ ఎందుకు! భవిష్యత్తు ఎటు చూసినా చీకటిగానే కనబడుతూంది. నీ జీవితమైనా సుఖంగా, సంతోషంగా గడిచిపోవాలని భగవంతుణ్ణి ప్రార్థి స్తాను. నన్ను మరిచిపో, రమా! నన్ను గురించి ఆలోచించే అధికారం నీకిక లేదు. ఈ మాటలు ఎంత బాధతో వ్రాస్తున్నానో భగవంతుడికి తెలుసు. **పెళ్ళి అయిన ప్రతి స్త్రీ తన గతాన్ని మరిచిపోవాలి. తన పాత వ్యక్తిత్వాన్ని భర్త అభిరుచులకు తగ్గట్టు మార్చుకోవాలి.** ఇవే చాలామంది చెప్పే మాటలు. నాకు తెలిసిందీ అంతే ఈ సంఘంలో.

నువ్వు నన్ను వేరే ఎవరినయినా పెళ్ళి చేసుకో మని వ్రాశావు. అది అసాధ్యం, రమా! నువ్వు అబలవు, అసహాయురాలవు. సంఘాన్ని, ఆచారాలను ఎదుర్కొనే ఆత్మ ధైర్యం నీలో లేకపోయింది. అందుకనే నా ప్రేమను, అనురాగాన్ని కాదని

వేరొకరిని వివాహం చేసుకునేందుకు ఒప్పుకున్నావు. కాని, నువ్వంటే ఏర్పరుచుకున్న ప్రేమ నా మనస్సు నుండి తొలగించలేను. జీవితంలో ప్రతివ్యక్తీ ఒకేసారి ప్రేమిస్తాడు. ఆ ప్రేమ మీద నాకు గౌరవం ఉన్న న్నాళ్ళు నేను మరొకరిని వివాహం చేసుకునేందుకు సిద్ధపడలేదు. అలాచేసి మరొక వ్యక్తిని మోసం చెయ్యలేను, రమా!

ఈ ఉత్తరానికి జవాబు ఆశించడంలేదు.

శుభాకాంక్షలతో,
అభాగ్యుడు
ప్రసాద్."

ఉత్తరం మడిచి కవర్‌లో పెట్టాడు. ఫోను గణగణమంటూ మోగింది. ఫోనులో ఒక నిమిషం మాట్లాడి హడావిడిగా డ్రెస్ వేసుకొని బయట వేచిఉన్న వాన్‌లో ఎయిరోడ్రోముకు చేరు కున్నాడు. వెళ్ళగానే "ఇంటర్ సెప్షన్ ఫ్లైట్‌కి సిద్ధంగా ఉండు" అని ఆఫీసర్ చెప్పాడు. టైం రాత్రి పదకొండు గంటలయింది. వెళ్ళి ఆఫీసులో కూర్చుని ఆలోచిస్తున్నాడు. రాత్రి పన్నెండు ముప్పావుకు బయలుదేరాలి. మాపులు అవీ చూస్తూ గంటసేపు గడిపాడు. ఇంకా గంటసేపు ఏం చెయ్యాలో తోచక మనస్సులో రేగే సంచలనాన్ని అరికట్టేందుకు సిగరెట్ వెలిగించాడు. జేబులో రమకు వ్రాసిన ఉత్తరం చేతికి తగిలింది. ఆఫీసు గదికి వెళ్ళి బిళ్లలు అతికిస్తూండగా ఇంటర్‌కాంలో "ఫ్లైట్ లెఫ్టినెంట్ ప్రసాద్, ఫ్లైట్ లెఫ్టినెంట్ జగదీశ్, పైలట్ ఆఫీసర్ ఈశ్వర్‌సింగ్ రిపోర్ట్ ఇమ్మీడియేట్లీ" అన్న ప్రకటన విని ఉత్తరం ఆఫీసులో ఇచ్చి బయటికి వెళ్ళాడు.

ఫ్లయింగ్ జాకెట్ వేసుకుంటూ 'హేంగర్స్' దగ్గిరికి వెళుతున్నాడు నెమ్మదిగా. "గుడ్ లక్, ప్రసాద్" అంటున్న కంఠాలకు ఒకోసారి జవాబిస్తూ, ఒకోసారి వినిపించుకోకుండా ఆలోచిస్తూ నడుస్తున్నాడు. హేంగర్స్‌లో తన విమానం చీకట్లో మెరుస్తూంది. ప్లేనులో ఎక్కి ఇంజన్స్ స్టార్ట్ చేశాడు. హోరుతో రన్ వే మీదికి సాగిపోయింది. మూడు ప్లేన్స్ ఒకదాని వెనక ఒకటి పైకి ఎగిరాయి. కౌంట్‌డౌన్ పూర్తి అయిపోతూంది మనస్సులో. ఫోర్...త్రీ..టు.. వన్... ఒక్కసారిగా కళ్ళు విచ్చుబడ్డాయి. ఎప్పుడు ప్లేన్ పైకి వెళ్లిందో తనకే తెలియదు. అంతా యాంత్రికంగా జరిగి పోయింది. తన అనుభవంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. బహుశా... ఇదే తన... హెడ్‌ఫోన్‌లో ఆపరేటర్ అరుపులతో ఈ లోకంలోనికి వచ్చాడు. నలుగురూ ఒక వ్యూహంతో ప్రయాణం చేస్తున్నారు. చిట్టచివరిక్షణానికి తుది ఆదేశాలు వైర్‌లెస్‌లో అందాయి.

ప్రసాద్ రాడార్ స్క్రీన్‌లోకి చూస్తున్నాడు. ఖాళీగా ఉంది. చుట్టూ వెన్నెలలో మబ్బులూ, మంచు పర్వతాలూ అన్నీ తెల్లగా దూది పింజాల్లాగ కనిపిస్తున్నాయి. క్రోనోమీటర్‌లో టైం చూశాడు. "ఇంకా పావుగంట"—అస్పష్టంగా అతని నోటినుంచి మాటలు వెలువడ్డాయి. విమానంలో ఉన్న సంగతి మరిచి ఏదో ఆలోచిస్తున్నాడు. రమ.. ఈపాటికి .. ఇక ఆలోచించలేక రెండు చేతులతోనూ ముఖం కప్పుకున్నాడు. ఎంతసేపు అలా ఉన్నాడో అతనికే తెలియదు. ఈ లోకానికి వచ్చి సర్దుకుని, అన్ని వైపులా చూశారు. ఆకాశంలో నక్షత్రాల వెలుగు కప్పివేస్తూ చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. కాని, తనవాళ్ళజాడతెలియడం లేదు. తను విమానశ్రేణి లోనించి తప్పిపోయాడన్నమాట! అతని గుండె వేగంగా కొట్టుకోనారంభించింది. యుద్ధ చర్యలు పూర్తి అయ్యేదాకా పూర్తిగా రేడియోలో నిశ్శబ్దత పాటించాలని ముందే ఉత్తరువులు ఇచ్చారు. అందుచేత వైర్‌లెస్‌లో తనవారిని పిలవడానికి వీలులేదు. అకస్మాత్తుగా అతని దృష్టికి నారింజ ఎరుపురంగు మంటలతో దూరంగా కిందికి దిగిపోతున్న విమానం కనిపించింది. ఆ పడిపోతున్న విమానం ఎవరిదో తెలియదు. అయోమయంలో తన ఇష్టం వచ్చినట్టు నడుపుతున్నాడు తన విమానం. అంతకంతకు తల తిరిగి పోతూంది. ఒళ్ళంతా తేలిక్కై పోతూంది. కంట్రోల్ పానెల్‌లోకి చూశాడు. ఆల్టీమీటర్ ఇరవై అయిదు వేల అడుగులు చూపుతూంది. కంగారుగా ఆక్సిజన్ యంత్రం ముఖానికి తగిలించుకున్నాడు. కాని ఆ యంత్రం పని చెయ్యటం లేదు. పూర్తిగా శరీరం స్వాధీనం తప్పిపోయింది. ముప్ఫయివేల అడుగుల ఎత్తులో అతని మనస్సు, ఎక్కువ ఎత్తులో ఏర్పడే 'అన్ఫాక్సియా' అనే మానసిక స్థితిలో, ఈ లోకానికి దూరమై ఏవేవో ఆలోచిస్తూంది. ఫోన్‌లో పిలుపులు అతనికి వినిపించడంలేదు. ప్రమాదాన్ని గుర్తించే స్థితిలో లేకుండా అతని మనస్సు ఆమెను గురించే అస్పష్టంగా ఆలోచిస్తూంది. "హలో—హలో. నా పిలుపు వినిపిస్తూందా?" వైర్‌లెస్‌లో వినబడుతున్నా అర్థం చేసుకునే స్థితిలో లేడు.

నెమ్మదిగా శ్వాస ప్రారంభమయింది. తెలివి తెచ్చుకుని సీటుమీద ఒరిగి ఉన్న తల పైకెత్తి అయోమయంగా చూస్తున్నాడు. తను ఎక్కడ ఉన్నాడిప్పుడు? హఠాత్తుగా అతని దృష్టి ముందుకు

# రమ్మ, మకర సంక్రాంతి!

## మరకతం

ప్రకృతి భూతలాన మంచి
ముత్యమ్ములు పండించెను.
పంట కళ్లముల బంగరు
ధాన్యమ్ములు వెలుగొందెను.

రంగవల్లికలతో వింతగ
భాసిల్లె గృహాంగణములు.
రంగులలో ఒయ్యారము
లొలికించెను గొబ్బెమ్మలు!

కన్నెమనసు మోదముతో
పున్నమియై వెలుగొందెను.
కోరికలే పారిజాత
కుసుమమ్ముల వికసించెను.

యువకులలో ఉడుకురక్త
మువ్వెత్తున ఉప్పొంగెను.
నవచేతన, నవ జాగృతి
నవ్యానందము నిండెను!

దురాక్రమణ మొనరించిన
దుష్టాత్ముల దునిమివేయ
కాలు దువ్వి కోడిపుంజు
'కొక్కొరొకో'యని అరచెను!

ఎల్ల జనుల హృదయమ్ముల
వెల్లివిరిసె నానందము.
రమ్మ మకర సంక్రాంతి!
నీ కిదె మా స్వాగతమ్ము! *

# ఉరిశిక్ష

## పి. గణపతిశాస్త్రి

**మందార!** నా హీరమణి మోవికావితీ
యందనా లొక్కింత అపహరించితివిలే!
సందియములేదు! కాదందువా? యీ నీ మ
రంద మాధురి గాఢరక్తి నెటులుదయించె?

ఎరువు నగలను కొంటె, మరియాద మీరితివి.
పరవశతనూగాడి విరగబడి పోదువే !
పరుల సొమ్మెపుడయిన పట్టుబడకుండునే?
విరికన్నెకింత టక్కరితనము తగునటే!

ఈరకే పోవునా నేరమ్ము! కెంగేలి
దారాన సకియ నీ కురిశిక్ష విధియించె!
జారు క్రొందేనె కన్నీరు నింతువు, చేతు
లార చేసితివే. విచారింతు వేలనే?

అరసి చూచిన నిది మహాదృష్టమే సుమీ
తరుణి బిగిపైట ఉరి మరణమ్మయినగాని
మరి యెన్నడింక సంప్రాప్తించు నంచునే
చిరనిరీక్షణకేల మరగి తపియింతునే! *

మళ్ళింది. ఎదురుగా కొంత దూరంలో ఒక పర్వతం అతన్ని ఆహ్వానిస్తున్నట్లుగా క్రమంగా దగ్గిరికి వస్తూంది. ఫ్యూయల్ గేజ్‌లో పెట్రోల్ ఖాళీ అని అతన్ని వెక్కిరిస్తున్నట్లుగా ముల్లు సున్న దగ్గిర తారట్లాడుతూంది. భయంతో అతని నరాలు పట్టు తప్పుతున్నాయి. ప్రయాసతో పారాషూట్ ఇజెక్టర్ బటన్‌కోసం చెయ్యిచాపాడు. క్రోనో మీటర్‌లో ముళ్ళు టైం సరిగ్గా ఒంటి గంటన్నర చూపుతున్నాయి. తమ పెళ్ళి ఇదే సమయానికి.. మస్తిష్కంలో ఆమె తలపు..... ఒక్కసారిగా చెవులు దద్దరిల్లే శబ్దం.. అంతే... ఇక అతనికేం తెలియదు!

అదే సమయానికి కొన్ని వేల మైళ్ళదూరంలో సన్నాయి వాద్యాల మధ్య, మంత్రాల హోరులో ఆమె కుడికన్ను అదిరింది. ఆ అయోమయంలో, రణగొణ ధ్వని మధ్యలో ఆమె మనస్సు ఎక్కడో, కాలానికి, దూరానికి అతీతమయిన ప్రదేశంలో అతన్ని వెదకడానికి ప్రయత్నిస్తూంది.

ఆమె డాబామీద అటూ ఇటూ తిరుగుతూంది. ఆమె దృష్టి అంతా ఎదురు గుండా మేడ కిటికీలవైపే ఉంది. ఇదివరకు ఆ కిటికీలో నించే ప్రసాద్ చూస్తూండే వాడు. ఆమె భర్త సోఫాలో కూర్చుని, మామగారు కానుకగా ఇచ్చిన కొత్త ట్రాన్సిస్టర్ రేడియో పలికిస్తున్నాడు.

"నీఫాలో సైనిక కార్యాలయంనుండి అందిన వార్తల ప్రకారం, భారత విమానదళానికి చెందిన ఒక ఫైటర్ విమానం జాడలు తెలియటంలేదనీ, బహుశా కూలిపోయి ఉండవచ్చుననీ తెలియవస్తూంది. విమానంకోసము, విమానాన్ని నడుపుతున్న ఫ్లైట్ లెఫ్టినెంట్ ప్రసాద్ కోసము ఆ ప్రాంతంలో...."

వార్తలు వింటున్న రమాపతి స్తబ్ధురాలై నిలుచున్నచోటే కూలబడిపోయిన భార్యవైపు కంగారుగ పరిగెత్తాడు.

* * *

మేడమీద కిటికీలోంచి అప్రయత్నంగా అటు వైపు చూశాడు ప్రసాద్. కిటికీ తలుపులు మూసి ఉన్నాయి. "వన్ మేన్.. వన్ లవ్.. మెమొరీస్ ఆర్ మేడ్ ఆఫ్ దీజ్"— జిమ్‌రీవ్స్ కంఠం రేడియోలో సాఫీగా సాగిపోతున్నది. అవును, తాను జీవితంలో ఒకే ఒకరిని ప్రేమించాడు. ఆ అనుభూతుల జ్ఞాపకాలుమాత్రం మిగిలాయి తనకిప్పుడు!

ఏనాడో తన హృదయ ద్వారాలు మూసి వెళ్ళిపోయింది రమ! తనకీనాడు ఆ ప్రవేశం పూర్తిగా నిషేధించబడింది.

ఈనాడు ఒక్క రమే కాదు. అంతా తనను చూసి జాలిపడతారు. సానుభూతితో ఏదిగా నిట్టూరుస్తారు. అంతే! ప్రేమ అనే పదం, ప్రేమించడం అనే అనుభూతులనుండి తాను శాశ్వతంగా వేరు చేయబడ్డాడు. ఆ అర్హతే కోల్పోయాడు.

ఓహ్! ఒక్కసారి వెచ్చగిల్లిన కళ్ళతో, తల కుడివైపు తిప్పి భుజంవైపు చూసుకున్నాడు ప్రసాద్! మొండిగా, ఖాళీగా, వెలితిగా వేళ్ళాడుతున్న షర్టు కుడిచేయి, ఒక్కసారి గాలికి రెపరెపలాడింది. ★


అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక




రక్తాన్ని శుద్ధిచేసి, బాధ కలిగించే వాటినుంచి కాపాడుతుంది. కాళ్ళ పగుళ్ళు, ఇంకా అనేక రకాలైన చర్మవ్యాధులు ఎగ్జిమా, మొటిమలు, చెమటకాయలు, పెచ్చు లేవడం, పుండ్లు మున్నగునవి చాలావరకు రక్తంలోని దోషంవల్లనే సంభవిస్తవి.
ఇలాంటి వ్యాధులు ఏదో పైపూతలు పూసినంత మాత్రాన తగ్గిపోగలవనుకుంటే చాలా సందర్భాలలో అలా జరగదు. ఒకవేళ పూతలకు తగ్గినట్టు తగ్గినా, వెంటనే మళ్లీ అవి వస్తూ వుంటవి. అందుచేతనే కొంతమంది ఏటేటా ఎగ్జిమా, చెమటకాయలు, మొటిమలు, కాళ్లపగుళ్లు, పుండ్లు మున్నగువాటితో బాధపడుతూ వుంటారు. ఇలాంటి వ్యాధులన్నింటికి అసలు కారణం రక్తదోషమే.
రిచ్‌లెస్ బ్లడ్‌ప్యూరిఫైయర్ సేవిస్తే అది ఎంత చక్కగా పనిచేయగలదో మీకే ఆశ్చర్యం కలిగిస్తుంది. శరీరం అడుగున వుండే గ్రంధు లన్నింటినీ పరిశుభ్రం చేయడమేగాక, మీ రక్తం అత్యంత పరిశుభ్రమౌతుంది. శరీరంపైనవుండే మచ్చలు, ఇతరత్రపైనవన్నీకూడా అదృశ్యమై పోయి మీ శరీరం తిరిగి ఆరోగ్యప్రదమైన కాంతులీనుతూ వుంటుంది.
రిచ్‌లెస్ లాక్సటీవ్‌ను, గల్లాస్ ఆయింట్‌మెంటునుకూడా వాడండి. కెమిస్టులందరివద్ద, స్టోర్‌లలోను కలవు. వివరాలు తెలిపే కరపత్రాన్ని అడిగి తీసికోండి.

# రిచ్‌లెస్
## బ్లడ్ ప్యూరిఫైయర్

ఇండియా అంతటా ఏజెంట్లు కావాలి. ఈ విలాసానికి వ్రాయండి :
ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్స్
మహేశ్వరీ జనరల్ స్టోర్స్
19/35, పెద్దబజారు, కోయంబత్తూరు-1.
EP.MG-1